ఎస్ఎంసీఏఏ ఆధ్వర్యంలో..అత్యంత ఆధునికంగా

జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ పునరుద్ధరణ

విజయవాడ, ఆగస్టు 7 (ఆంధ్రప్రభ) : సిద్ధార్థ మెడికల్ కాలేజ్ అలుమ్ని అసోసియేషన్ (ఎస్ఎంసీఏఏ) ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో ఆధునీకరించిన బ్లడ్ బ్యాంక్‌ను ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 8.30 గంటలకు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించనున్నట్లు సిద్ధార్థ మెడికల్ కాలేజ్ అలుమ్ని అసోసియేషన్ సమన్వయకర్త డా.ఎన్. అమ్మన్న తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దాదాపు రూ.75 లక్షల విలువైన 15 ఆధునిక వైద్య పరికరాలను బ్లడ్ బ్యాంక్‌కు అందజేసినట్లు తెలిపారు. వీటిలో స్టెరైల్ కనెక్షన్ డివైస్, బ్లడ్ కంపోనెంట్ మానిటర్లు, బ్లడ్ డోనర్ కౌచ్‌లు, ప్లేట్‌లెట్ అజిటేటర్ అండ్ ఇన్‌క్యుబేటర్, రిఫ్రిజిరేటెడ్ సెంట్రిఫ్యూజ్, ఎలిసా వాషర్, ఎలిసా రీడర్, జెల్ కార్డ్ సెంట్రిఫ్యూజ్ అండ్ ఇన్‌క్యుబేటర్, బైనాక్యులర్ మైక్రోస్కోప్, టేబుల్ టాప్ సెంట్రిఫ్యూజ్‌లు, రియాజెంట్ రిఫ్రిజిరేటర్, కోగ్యులేషన్ అనలైజర్ వంటి అత్యాధునిక పరికరాలు ఉన్నాయని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిద్ధార్థ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.ఎ.యేడుకొండలరావు, జీజీహెచ్ ఏడీఎంఅండ్ సూపరింటెండెంట్ డా.జి.రఘునందన్, ఎస్ఎంసీ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.అనిత తదితరులు పాల్గొంటారని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ ఆధునీకరణ, పునరుద్ధరణ నిమిత్తం అలుమ్ని సభ్యులు, దాతలు ఉదారంగా విరాళాలు అందించారు. డా. అరుణ్ మిత్ర కండ్రా రూ.30 లక్షలు, ఎస్ఎంసీఏ నార్త్ అమెరికా రూ.20 లక్షలు, డా. ఎన్. అమ్మన్న రూ.20 లక్షలు, డా.సంయుక్త రూ.1 లక్ష, డా.ఎన్. రాంబాబు రూ.1 లక్ష, డా.ఎ.దుర్గాభవాని రూ.50 వేలు, డా.జె. కరుణ్ కుమార్ రాజు రూ.50 వేలు, డా.ఉమా రమణి రూ.10 వేలు విరాళంగా అందించగా, పలువురు అలుమ్ని సభ్యులు తమ వంతు సహకారం అందించారు. ఈ సమావేశంలో డా.వి. వరప్రసాద్, డా.పి. నవీన్ సి రెడ్డి, డా.సూరపనేని ఎస్ రావు పాల్గొన్నారు.

శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ 2026 ఎడిషన్‌ను ప్రారంభం

విజయవాడ, ఆగస్టు 7 (ఆంధ్రప్రభ) : శాంసంగ్ ఇండియా కృత్రిమ మేధస్సు (ఏఐ)లో పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయడానికి ఉద్దేశించిన తన ప్రధాన సీఎస్ఆర్ కార్యక్రమం శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసీ) 2026 ఎడిషన్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈసందర్భంగా శాంసంగ్ సౌత్ వెస్ట్ ఆసియా అధ్యక్షుడు అండ్ సీఈఒ జేబీ పార్క్ మాట్లాడుతూ... ఏఐ మన కాలంలోని అత్యంత గొప్ప అవకాశాలలో ఒకటన్నారు. యువ ప్రతిభ శక్తితో ఈ పరివర్తనకు నాయకత్వం వహించే ప్రత్యేక స్థితిలో భారత్ ఉందన్నారు. ఈ అవకాశాన్ని సాకారం చేయాలంటే సరైన నైపుణ్యాల అభివృద్ధిలో నిరంతర పెట్టుబడులు, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, ఎక్కడి నుంచి వచ్చిన వారైనా ప్రతి ఆసక్తి గల విద్యార్థికి ఏఐ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడం అవసరమన్నారు. సాంసంగ్‌లో సాంకేతికత ప్రజలను సాధికారులను చేసినప్పుడే దాని అత్యంత ప్రభావాన్ని చూపుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

ఎస్ఐసీ ద్వారా తాము తదుపరి తరం ఏఐ ప్రతిభలో పెట్టుబడులు పెడుతూ, భారత యువతకు దేశం, ఆవిష్కరణల ప్రయాణంలో భాగస్వాములు కావడానికి అవసరమైన జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ప్రాయోగిక అనుభవాన్ని అందిస్తున్నామన్నారు.

రైట్ బుక్ తో పి.బి. సిద్ధార్థ ఒప్పందం

పటమట, ఆగస్ట్ 7 (ఆంధ్రప్రభ) విజయవాడ పి. బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం, హైదరాబాదుకు చెందిన రైట్ బుక్ టెక్నాలజీస్ తోశుక్రవారం అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ డా. మేకా రమేశ్ తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ, ఉమ్మడి పరిశోధనలు, వర్క్ షాపులు, అతిథి ఉపన్యాసాలు, పరిశ్రమల సందర్శన, ఇంటర్న్ షిప్ చేపడతామని ఆయన చెప్పారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణలు దిశగా ప్రోత్సహిస్తామని పరిశ్రమ, విద్యాసంస్థల అనుసంధానాన్ని బలోపేతం చేస్తామని డైరెక్టర్ వేమూరి బాబూరావు చెప్పారు. రైట్ బుక్ టెక్నాలజీస్ సీఓఓ??? రాఘవేందర్ శ్రీరాంపూర్ మాట్లాడుతూ విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు తగినట్లు తీర్చిదిద్దుతామన్నారు. విద్యార్థులలో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడం ఈ ఒప్పందం ఉద్దేశమని కంప్యూటర్స్??? విభాగాధిపతి డా. టి. శ్రీనివాస రవికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి. జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగం ఉప విభాగాధిపతి కె. సుధీర్, పరీక్షల నియంత్రణాధికారి ఎం. శేషగిరిరావు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్‌లో క్విట్ ఇండియా ఉద్యమంపై క్విజ్, వ్యాసరచన పోటీలు

సత్యనారాయణపురం,ఆగస్టు 7(ఆంధ్రప్రభ) : క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక ఘట్టమని, యువత దేశభక్తి, జాతీయ సమైక్యత విలువలను ఆచరణలో పాటించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్‌సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం క్విట్ ఇండియా ఉద్యమం వార్షికోత్సవం పురస్కరించుకుని అంతర్ కళాశాల స్థాయిలో వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీలలో 8 జట్లు ఉత్సాహంగా పాల్గొనగా, వ్యాసరచన పోటీలలో 25 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం పద్మనాభం బి. ప్రకాశం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD SHAHEDA** W/o LATE **MOHAMMAD RIYAZUDDIN**, of Door No. 3-87, Flat No. F-4 Dwaraka Residency, Syndicate Bank Colony, Road No. 2, Ramavarappadu Vijayawada-521108 states that my son's name **SHAIK NOOR AYAAN** S/o **MOHAMMAD BIBI ASHA** (OLD NAME) has been changed as **MOHAMMAD AYAAN** S/O **MOHAMMAD SHAHEDA** (NEW NAME) and henceforth my son will be called, known and distinguished in NEW NAME only.

దస్తావేజులు పోయినవి

నా పేరు కొత్త వెంకట సుబ్రహ్మణ్యం తండ్రి కొత్త ప్రసాద్, నేను కృష్ణాజిల్లా, గుడివాడ - 521301, 11/176 రత్నమాల వీధి, ఏలూరు రోడ్డు కాపురస్తుడని ఉన్నాను. నాకు గుడివాడ మండలం పడవరుకపాడు గ్రామం పంచాయితీ ఏరియాలో గల దస్తావేజు నెం.**2601/2013, 2602/2013**కు సంబంధించిన భూమి కలదు. ఆ ఒరిజినల్ డాక్యుమెంట్స్ జీరాక్సు తీయు నిమిత్తం వెళ్ళగా దారిలో ఎక్కడో పడిపోయినది. చుట్టు ప్రక్కల ఎంత వెదికినను కనిపించలేదు. డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినయెడల పై అడ్రసుకు తెలియజేయగలరు.

ADDITION OF SURNAME

I **PRATHEEP KUMAR** (OLD NAME) son of **SATHASIVAM,** Residing at WILLOWS 411, RAINTREE PARK DWARAKA KRISHNA, OPPOSITE TO ACHARYA NAGARJUNA UNIVERSITY, NAMBURU, GUNTUR, ANDHRA PRADESH, PIN CODE: 522508. I HAVE CHANGED MY NAME AS **PRATHEEP KUMAR SATHASIVAM** (NEW NAME). HEREAFTER I WILL BE KNOWN AS **PRATHEEP KUMAR SATHASIVAM** (NEW NAME) SON OF **SATHASIVAM** FOR ALL PURPOSES.

PASSPORT LOST

I, **PALEM INDRA SENAREDDY** S/o **PAPI REDDY**, R/No. D.No. 3-111, Main road, Darmavaripalem, Talluru, Bellamkondavaripalem, Prakasam District. I have an **Indian Passport bearing No. W5091497** has been lost while my house shifting Yanamalakudduru Village to Ramavarappadu Village and in spite of my best efforts, I am uable to trace it. If anybody found it please inform me to the below **Phone Number: 8886940330.**

ప్రకటన

నా కృష్ణయింటు యస్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, చిట్టినగర్ వాస్తవ్యులు కొర్నాని గోపాలం గారి కుమారుడు కొర్నాని భాస్కరరావు గారి నుండి సంజాయిషి పొంది తెలియజేయునది ఏమనగా.... ఈ దిగువ షెడ్యూలులో ఉపరిహరించి ఆస్తిని, నా కృష్ణయింటు యస్.టి.ఆర్ జిల్లా, ప్లాట్ నెం. టి.ఎస్ నెం.1, సిరి టవర్స్, సీతారామపురం, విజయవాడ కాపురస్తులు వంకదారు (లేటు) నారాయణ గారి కుమారుడు వంకదారు ప్రభాకరరావు గారికి కొంత బయానా ఇచ్చి క్రయయం చేయుటకు నిర్ణయించుకొన్నారని, గతంలో దిగువ షెడ్యూల్ రాళ్లా ఎ-షెడ్యూల్ ఆస్తి అనగా చ.గ. 569-2/కిలను బ్రైరాగుల మదయం బెరుమాళ్ళు నాయుడు గారి కుమారుడు బ్రైరాగుల మదయం గోవింద రాజులు గారు టి.04-10-1950వ తేదిన అట్రాగడ్డ నర్సయ్య గారి దత్తత కుమారుడు మధుసూదనరావు గారి నుండి క్రయం చేసి విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.2774/1950దుగా రిజిస్ట్రార్ పొంది వారి స్వాధీన హక్కు భుక్తములలో ఉండగా సదరు పై ఆస్తిలో కొంత భాగం అనగా చ.గ.195-సెల స్థలమును బ్రైరాగుల మదయం గోవింద రాజులు గారు నుండి సూరపనేని రామమోహనరావు గారి కుమారుడు సూరపనేని రమేష్ బాబు గారికి మరియు వారి భార్య గారైన సూరపనేని బాలదమయంతి ఇంజనేయ కుమారి గారలు జాయింటుగా టి.20-06-1998వ తేదిన పటమట సబ్ రిజిస్ట్రర్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.1800/1998దుగా రిజిస్ట్రరి పొందియున్నారని అదేవిధంగా పై ఆస్తిలో కొంత భాగమైన చ.గ.165-సెల ఆనిర్దిష్టపు ఆస్తిని సదరు సూరపనేని రమేష్ బాబు గారు టి.17-11-2000వ తేదిన సదరు గోవింద రాజులు గారి వద్ద నుండి విక్రయ ఎగ్రిమెంట్ కం జనరల్ పవరాఫ్ అటార్నీ పటమట సబ్ రిజిస్ట్రర్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.4241/2000దుగా రిజిస్ట్రరి పొందియున్నారని సదరు రమేష్ బాబు గారి టి.22-11-2000వ తేదిన పై విక్రయ ఎగ్రిమెంట్ కం జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజులో సేషించిన క్రయధనం రూ.25,000/-లు గోవింద రాజులు గారికి చెల్లించి తగు రశీదు పొంది వారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్న ఆస్తి అని అదేవిధంగా పై ఆస్తిలో మిగిలిన భాగమైన చ.గ.208లు ఆనిర్దిష్టపు ఆస్తిని సదరు సూరపనేని రమేష్ బాబు గారు టి.08-09-2000వ తేదిన సదరు గోవింద రాజులు గారి వద్ద నుండి విక్రయ ఎగ్రిమెంట్ కం జనరల్ పవరాఫ్ అటార్నీ పటమట సబ్ రిజిస్ట్రర్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.3413/2000దుగా రిజిస్ట్రరి పొంది వారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్న ఆస్తి అని సదరుస్తులో పై చెప్పబడిన 1) సూరపనేని రమేష్ బాబు, 2) సూరపనేని బాలదమయంతి ఇంజనేయ కుమారి సదరుగు 3) బ్రైరాగుల మదయం గోవింద రాజులు గారి విక్రయ ఎగ్రిమెంట్ కం జనరల్ పవరాఫ్ అటార్నీ ఎజెంటు అయిన సూరపనేని రమేష్ బాబు గారలు జాయింటుగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారిచే ప్లాను అప్రూవల్ పొంది సదరుస్తో సిరి టవర్స్ అనే పేరుతో అపార్ట్మెంటు నిర్మించియున్నారని సదరు అపార్ట్మెంటులో నా కృష్ణయింటు విక్రయ దారుణ్ణు వంకదారు (లేటు) నారాయణ గారి కుమారుడు వంకదారు ప్రభాకరరావు గారు టి.01-12-2001వ తేదిన పటమట సబ్ రిజిస్ట్రర్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.3950/2001దుగా రిజిస్ట్రరి పొంది వారి స్వాధీన హక్కుభుక్తములలో ఉన్న ఆస్తి అని సదరస్తికి పై చెప్పబడిన విక్రయ ఎగ్రిమెంట్ కం జనరల్ పవరాఫ్ అటార్నీ దస్తావేజు నెం.3413/2000దు గల దస్తావేజు శేషించిన క్రయధనపు రశీదును నా కృష్ణయింటు గతంలోనే నా కృష్ణయింటు విక్రయదారులకు ఇచ్చియుండకపోవుట వలన నా కృష్ణయింటు కలిగి ఉండలేదని యీ నోటీసు ద్వారా తెలియచేయుచున్నారు.

విక్రయిస్తే షెడ్యూలు: యస్.టి.ఆర్ జిల్లా, విజయవాడ టౌన్, మెగాలాంపరం రాళ్లా యస్.టి.యస్ నెం. 18 (పాత ఆర్.యస్ నెం.11), రోడు నెం.33-13-14 మరియు అసెస్మెంటు నెం. 10731038010ద రాళ్లా చ.గ.569-2లు 1/10వ వంతు అనిర్దిష్టపు అవిభాజ్యపు జాయింటు హక్కు గల చ.గ. 56-92లు స్థలము నందలి సిరి టవర్స్ అనే పేరుగల గృహ సముదాయములో భర్త ఫ్లోరులోని ఫ్లాటు నెం. టి.ఎఫ్.1నకు హద్దులు :

ఎ-షెడ్యూలు-స్థల హద్దులు:
తూర్పు: కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: కొల్లి సీతారామయ్య గారి ఆస్తి, పడమర: ఇతరుల ఆస్తి, ఉత్తరం: కార్పొరేషన్ రోడ్డు.

బి-షెడ్యూలు-ఫ్లాటు హద్దులు:
తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: మెట్లు దారి మరియు లిఫ్ట్ కొంత, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

డి.ఎస్.వి. ప్రసాదరావు, అడ్వకేట్
ఫ్లాట్ నెం.502, దత్తసాయి టవర్స్, అల్లూరి సీతారామరాజు రోడ్, ఇందిరా నాయక్ నగర్ కాలనీ, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ. సెల్: 9032226262
విజయవాడ డి.01-08-2026

ఇండియన్ బ్యాంక్ Indian Bank ఇలాహాబాద్ ALLAHABAD

గొల్లపూడి బ్రాంచి, 7-29, పంచాయతీ ఆఫీస్ రోడ్డు, గొల్లపూడి, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521225, ఫోన్: 8977708103

APPENDIX- IV-A [See provision to rule 6(2), 8(6) & 8(9)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 8(9) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఋణగ్రహీత: (1) శ్రీ దుత్తా సుధాకర్, తండ్రి: దుత్తా రవీంద్రనాథ్ ఠాగూర్ (ఋణగ్రహీత), చిరునామా-1: దోర్ నెం.1-0, H/o.కొట్టా శివబాబు, క్రీస్తు సంఘం చర్చి ఎదురుగా, కృష్ణా జిల్లా-520742. (2) శ్రీమతి దుత్తా హారిక, భర్త: దుత్తా సుధాకర్ (సహ-ఋణగ్రహీత), చిరునామా-1: దోర్ నెం.1-0, H/o.కొట్టా శివబాబు, క్రీస్తు సంఘం చర్చి ఎదురుగా, కృష్ణా జిల్లా-520742 ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, గొల్లపూడి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా పంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము **రి.04.08.2026 తేదీనాటికి రూ.37,71,682.71 (అక్షరాల మూడు ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల ఎనభై రెండు రూపాయలు మరియు డెబ్బై ఒకటి పైసలు రూపాయలు)** ను మరియు రి.05.08.2026 తేదీనుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ మనులు నిమిత్తం **ఇండియన్ బ్యాంక్** (సెక్యూర్డ్ క్రెడిటర్) **గొల్లపూడి** బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని **భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు** మరియు సదరు ఆస్తిని **రి.27.08.2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది"** మరియు **"ఉన్నది ఉన్నట్లుగా"** పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటారిచే విక్రయించబడునని 1) **శ్రీ దుత్తా సుధాకర్** (ఋణగ్రహీత), 2) **శ్రీమతి దుత్తా హారిక, భర్త: దుత్తా సుధాకర్ (సహ-ఋణగ్రహీత)** కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయదమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించవలసిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు

కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, వణుకూరు గ్రామము/పోస్ట్, వణుకూరు-గోసాల రోడ్డు, రామాలయం వీధి, ఆర్.యస్.నెం.411, దోర్ నెం.4-19 కలిగిన 77 చ.గ.ల విస్తీర్ణముగల రెండంతస్తుల రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీని మొత్తం నిర్మాణ విస్తీర్ణము 1045.40 చ.అ. **ఇంటికి హద్దులు: ఉత్తరము:** పంచాయతీ రోడ్డు 34.5 అ., **దక్షిణము:** వ్యాకరణం విజయలక్ష్మమ్మ గారి ఆస్తి 37 అ., **తూర్పు:** కప్పగంతు సుబ్బారామయ్య గారి ఆస్తి 19.05 అ., పడమర: పంచాయతీ రోడ్డు 19.5 అ.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏవిలేవు
రిజర్వుధర (రూ.)	**రూ.25.00 లక్షలు**
బయానా మొత్తం	**రూ.2.50 లక్షలు**
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం	**తేదీ: 27.08.2026, సమయం:** ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ వరకు
ఆస్తి ఐడి నెం.	**IDIB72406097528**

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనదానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (**https://baanknet.com**) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, **email ID: support.baanknet@psballiance.com** కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్**తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన సృష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేది: 05.08.2026, ప్రదేశం: గొల్లపూడి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్
శివాజి కేఫ్ సెంటర్, సత్యనారాయణపురం, విజయవాడ-520011
ఫోన్: 0866 2533592, 2537107

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్ట్, 2002 (2002 యొక్క ఆక్ట్ నెంబర్.54) ప్రకారం **శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్,** సత్యనారాయణపురం, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 9 ప్రకారం సంక్రమించిన అధికారములతో రుణ గ్రహీత, శ్రీమతి శ్రీమతి మాఘం శ్రీ లేఖ భర్త మాఘం మహేష్ మరియు హామీదారులు: శ్రీ మాఘం మహేశ్ తండ్రి మాఘం బ్రహ్మయ్య మరియు శ్రీమతి మాఘం దుర్గా భవాని భర్త మోషే చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.6,80,816/- (అక్షరాలా ఆరు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు మాత్రము) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా తేదీ.30.05.2026 న, రిజిస్టర్డ్ పోస్ట్ విత్ ack.due ద్వారా నోటీసు పంపినాము. అయిననూ రుణ గ్రహీత బకాయి సొమ్మును చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుభంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారం తేదీ 03.08.2026న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకొనదమైనదని ప్రత్యేకముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరపరాదని, ఎటువంటి లావాదేవీలైన శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ.6,80,816/- (అక్షరాలా ఆరు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల పదహారు రూపాయలు మాత్రము) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి ఉండునని ఇందుమూలముగా ప్రత్యేకించి రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత చెల్లించినవి మినహాయించబడును)

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు రుణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13 కు అనుభంధమైన సబ్సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురని తెలియచేయటమైనది.

స్థిరాస్తి వివరములు

ఎన్టీఆర్ జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ పట్టణం, కుందావారి కండ్రిక, NSC బోస్ నగర్, కుందావరి కండ్రిక, R.S.Nos.63P, 65P, 66P, మరియు 69, ప్లాట్ నెం:2931, సమీప డోర్ నెం:78-28-35A, పాత No.8 వార్డ్ నెం.89.6. కొత్త అసి. నెం.1073080116, 40 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటిని కలిగి ఉన్న నివాస స్థలం, దీని ద్వారా పరిమితం చేయబడింది:

తూర్పు: ప్లాట్ నెం:2934లో ఆస్తి; దక్షిణం: ప్లాట్ నెం:2932లో ఆస్తి; పశ్చిమం: రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నెం:2930లో ఆస్తి

స్థలం : విజయవాడ సం/- అధీకృత అధికారి
తేదీ: 03.08.2026 శ్రీ శారదాంబ మహిళా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్